## క్లుప్తంగా

### విద్యార్థినికి అభినందనలు


విద్యార్థిని అమృతను అభినందిస్తున్న హెచ్‌ఎం, పీడీలు

మార్టూరు: రాష్ట్రస్థాయి అండర్-14 త్రోబాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థినిని ఉపాధ్యాయులు శుక్రవారం అభినందించారు. 67వ రాష్ట్రస్థాయి అండర్-14 త్రోబాల్ ఆటల పోటీలలో పాల్గొనేందుకు మండలంలోని వలపర్ల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని జే అమృత నాలుగో స్థానం సాధించిందని హెచ్‌ఎం ఎం నిర్మల తెలిపారు. నంద్యాల జిల్లా మున్సిపల్ హైస్కూల్‌లో జరిగే ఈ పోటీలకు అమృత పూర్తిస్థాయిలో రాణించి పేరు తేవాలని, అందుకు అవసరమైన శిక్షణని వ్వాలని ఆమె కోచ్‌లకు సూచించారు. కార్యక్రమంలో పీడీలు రవి, దేవరాజు, యాకోబ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### శాఖాహారంతో ఆరోగ్యం పదిలం


ర్యాలీ నిర్వహిస్తున్న పిరమిడ్ ధ్యాన సభ్యులు

చీరాల రూరల్: శాఖాహారంతోనే ఆరోగ్యంగా ఉంటామని పలువురు వక్తలు పేర్కొన్నారు. శాఖాహార పిరమిడ్ ధ్యాన మహాయజ్ఞం పిరమిడ్ స్పిరుచ్యువల్ సొసైటీ మూవ్‌మెంట్ ఇండియా ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పేరాలలోని పలు రద్దీ కూడళ్లలో శాఖాహారం తినండి, మాంసాహారాన్ని మానండంటూ ప్లకార్డులు చేతపట్టి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. పలు రకాల కూరగాయలను జనాలకు పంచుతూ శాఖాహారంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శివరామకృష్ణ, రమాదేవి, శ్రీనివాసరావు, సరస్వతి, సుబ్బారావు, సురేష్, కోటేశ్వరరావు, రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

### ఎరుకల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా బ్రహ్మయ్య


బాలిగ బ్రహ్మయ్య

కారంచేడు: ఆంధ్రప్రదేశ్ ఎరుకల సేవా సంఘం (ఏపీవైఎస్ఎస్) రాష్ట్ర కమిటీని గురువారం ఎన్నుకున్నారు. గుంటూరులో జరిగిన ఏపీ ఎరుకల సేవా సంఘం రాష్ట్ర కమిటీ చైర్మన్ పాలపర్తి శ్రీనివాసచక్రవర్తి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నిర్వహించిన రాష్ట్ర కమిటీ ఎన్నికల్లో కారంచేడు గ్రామానికి చెందిన బాలిగ బ్రహ్మయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో గ్రామంలో శుక్రవారం బ్రహ్మయ్యను మండలంలోని అనేక గ్రామాలకు చెందిన కుల సంఘ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. ఎరుకల కుల సంఘం గుర్తింపు కోసం రాబోయే రోజుల్లో మరిని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు బ్రహ్మయ్య తెలిపారు.

### క్వారీల్లో ముగిసిన భద్రతా వారోత్సవాలు


మ్యాపుతో క్వారీ హద్దులు పరిశీలిస్తున్న సభ్యులు

బల్లికురవ: గ్రానైట్ క్వారీలో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న భద్రతా వారోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. క్వారీల్లో పనులు చేసేటప్పుడు మేనేజర్, మేట్, అందుబాటు, అప్రమత్తతతో కార్మికుల చేత పనులు చేయించాలని అప్పుడే ప్రమాదాలకు చెక్ పెట్టవచ్చని భద్రతా టీమ్ అన్నారు. మండలంలోని ఈర్లకొండ వింటర్, ఇంపీరీయల్, సాయిలక్ష్మీ గ్రానైట్ క్వారీల్లో భద్రతా వారోత్సవాలు నిర్వహించారు. భద్రతా టీమ్ టి. సత్యసుధీర్, వీ. సురేష్‌బాబు ఎస్ రామకృష్ణ, మైన్స్, మేనేజర్లు జీ కిరణ్ బాబు, బీ, సూరిబాబు ఆయా క్వారీ యజమానులు, మేనేజర్లు పాల్గొన్నారు.


పొట్టి శ్రీరాములుకు నివాళులర్పిస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య


వేటపాలెంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు


చినగంజాం: శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న వనితా క్లబ్ మహిళలు


నందిగుంటపాలెంలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

# మహనీయుల త్యాగాలు మరువలేనివి

- ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్, పొట్టి శ్రీరాములు వర్ధంతి

ఇంకొల్లు (చినగంజాం)/కారంచేడు/మార్టూరు/యద్దనపూడి: దేశానికి మహనీయులు చేసిన సేవలు మరువలేనివని పలువురు వక్తలు పేర్కొన్నారు. భారత తొలి ఉప ప్రధాన మంత్రి సర్దార్ వల్లభాయ్‌పటేల్, ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు వర్ధంతిని శుక్రవారం మండలంలోని ఇడుపులపాడు విద్యాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాలలో నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో స్వాతంత్ర్య సమర యోధుడు, భారత తొలి ఉప ప్రధాని, కేంద్ర హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ సమైక్యత కోసం పాటుపడ్డారని చెప్పారు. అలాగే తెలుగుభాష మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్షచేసి ప్రాణాలర్పించిన వ్యక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సభకు హెచ్‌ఎం పిడవర్తి పేరిరెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

■ అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి మండల కేంద్రమైన చినగంజాంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి మందిరం ఆవరణలో ఉన్న శ్రీరాములు విగ్రహానికి చినగంజాం వాసవీ వనితా క్లబ్ ఆధ్వర్యంలో కమిటీ అధ్యక్షురాలు అమరాధనలక్ష్మి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు రాష్ట్రం కోసం చేసిన ప్రాణత్యాగాన్ని గురించి ఆమె వివరించారు. కార్యక్రమంలో పొట్టి శైలజ, వీ నాగజ్యోతి, దేవకి ఉదయలక్ష్మి, సత్యవతి, అమరా మోహనరావు, వేణుగోపాల, గుగ్గిలం కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

■ రాష్ట్రంలో, దేశంలో ఎంతో మంది మహనీయులు తాము చేసిన పోరాటాల ఫలితంగానే ఎన్నో సాధించుకోగలిగామని ఎంఈవోలు ఎంవీ సత్యన్నారాయణ, మొలబంటి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక మండల విద్యావనరుల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పించారు. మండలంలోని నందిగుంటపాలెం, స్వర్ణ, దగ్గుబాడు, కొడవలివారిపాలెం, ఆదిపూడి, కుంకలమర్రు మొయిన్ ప్రాథమిక పాఠశాలల అవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి, సర్దార్ వల్లభాయ్ పటేల్ వర్ధంతిలను పురస్కరించుకొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పావులూరి శ్రీనివాసరావు, శివరామకృష్ణప్రసాద్, రమాదేవి, నాగమణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


ఇడుపులపాడులో మహనీయులకు నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు


సంతమాగులూరులో మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేస్తున్న లైబ్రేరియన్

**పొట్టి శ్రీరాముల ఆశయాలు కొనసాగించాలి..**

వేటపాలెం: అమరజీవి పొట్టి శ్రీరాముల ఆశయాలను కొనసాగిద్దాం అని ఆర్యవైశ్య సంఘం నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం రైల్వేస్టేషన్ రోడ్డులో యూనియన్ బ్యాంకు దగ్గరలో గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్య వైశ్య మాజీ జోనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ శ్రీరాములు తెలుగు మాట్లాడే వారికి ఆంధ్ర రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తన ప్రాణాలు పోగొట్టుకొన్న మహా వ్యక్తిని కొనియాడారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కోటి స్వామి గుప్తా, ఊటుకూరి శ్రీమన్నారాయణ, పొన్నూరు రమేష్, జవ్వాది రంగనాథ గుప్తా, వాసవీ క్లబ్ అధ్యక్షుడు చుండూరు శ్రీనివాసులు, సెక్రటరీ నాని, వనిత వైష్ణవీ సంఘం అధ్యక్షులు తాతా సుజాత, గాయత్రి, తిరువీధుల ఉమామహేశ్వరరావు, రామలింగేశ్వర రావు పాల్గొన్నారు.

**నివాళులర్పిస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య**

అద్దంకి రూరల్: ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య అన్నారు. శుక్రవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణచైతన్య మాట్లాడుతూ తెలుగువారి ఆత్మ గౌరవానికి ప్రతీక శ్రీరాములు అన్నారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

సంతమాగులూరు (అద్దంకి రూరల్): మండలంలోని శాఖ గ్రంథాలయంలో లైబ్రేరియన్ బాదం విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు, వల్లభాయ్ పటేల్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోడెల శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

చీరాల: అలానే మహాత్మాగాంధీ క్లాత్ మార్కెట్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పొట్టి శ్రీరాములు జయంతి, వర్ధంతిని నిర్వహించేందుకు జీవో విడుదల చేయడంపై సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ కార్యదర్శి తాతా కుమారస్వామి, ట్రెజరర్ తడవర్తి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు మార్గం అనుసరణీయం

- క్రైస్తవులకు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి పిలుపు


పాస్టర్లకు వస్త్రాలు అందజేస్తున్న ఆమంచి

పర్చూరు (చినగంజాం): క్రైస్తవులు అలజడులు వీడి, ఘర్షణలు మాని యేసు క్రీస్తు సూచించిన మార్గంలో నడవాలని మాజీ ఎమ్మెల్యే, పర్చూరు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ ఆమంచి కృష్ణమోహన్ పిలుపు నిచ్చారు. శుక్రవారం స్థానిక రోటరీ భవన్‌లో పర్చూరు మండల గాస్పెల్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 11వ సమైక్య క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపులను రక్షించేందుకు ఏసుక్రీస్తు లోకానికి వచ్చాడని, అందరూ క్షమాగుణాన్ని కలిగి ఉండాలన్నారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. పాస్టర్లకు నూతన వస్త్రాలు, చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాస్టర్స్ అసోసియేషన్ సభ్యులు ఆమంచికి శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు షాలెం రాజు, ఉపాధ్యక్షుడు బీ పాపారావు, సభ్యులు ఎం శామ్యూల్, డీ ప్రేమయ్య, పీ శామ్యూల్, శాంతకుమార్, ప్రముఖులు లూథర్ శాస్త్రి, డాక్టర్ ఐ బాబురావు, బిరుదు నాగేశ్వరరావు, పులిపాటి రవి, నాయకులు ముప్పాళ్ల రాఘవయ్య, కుక్కపల్లి నాగేశ్వరరావు, అడపా సుధాకర్ రెడ్డి, కూరాకుల ఇస్సాక్, జూపూడి రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట


దేవతామూర్తుల విగ్రహాలకు పూజలు చేస్తున్న కమిటీ ప్రతినిధులు

చీరాల టౌన్: మండలంలోని ఈపురుపాలెం పంచాయతీలోని స్ట్రయిట్‌కట్ సమీపంలోని వీరహనుమాన్ నగర్‌లో నూతనంగా నిర్మాణం చేసిన 63 అడుగుల అభయాంజనేయస్వామి వారి విగ్రహ ప్రతిష్ఠామహోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. వీరహనుమాన్ సేవా సమితి, గ్రామ ప్రజల సహకారంతో ప్రతిష్ఠాపన విగ్రహాలతో గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. 17న సాయంత్రం నాట్య విశారద కోకా విజయలక్ష్మీ శిష్యబృందంతో కూచిపూడి నాట్య ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నామని కమిటీ వారు తెలిపారు. 18 వరకు నిర్వహించనున్న మహోత్సవాల్లో భాగంగా విఘ్నేశ్వరపూజ, పంచగవ్య ప్రాసన, అఖండస్థాపన, వాస్తుహోమం తదితర పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## 18, 19 తేదీల్లో ఫుట్‌బాల్, త్రోబాల్ పోటీలు


క్రీడా పోటీల వివరాలు వెల్లడిస్తున్న నిర్వాహకులు

చీరాల రూరల్: క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 18, 19 తేదీలో చీరాలలోని ఫెరీరా ఇంగ్లిష్ మీడియం స్కూలు ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయిలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల క్రీడాకారులతో ఫుట్‌బాల్, త్రోబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు స్కూలు ప్రిన్సిపల్ కే సుప్రసన్న, వైస్ ప్రిన్సిపల్ కె. జయలక్ష్మిలు తెలిపారు. శుక్రవారం స్థానిక స్కూలు ఆవరణలో స్కూలు యాజమాన్యం మీడియా సమావేశం నిర్వహించి పోటీల వివరాలు, నిబంధనలను వ్యాయామ ఉపాధ్యాయుల సమక్షంలో వెల్లడించారు. ఈసందర్భంగా పోటీల్లో తలపడే క్రీడా జట్లకు సంబంధించి అందరి సమక్షంలో పారదర్శకంగా డ్రా తీయించారు. పోటీల్లో పాల్గొనే ప్రతి క్రీడా జట్టు తప్పనిసరిగా డ్రెస్ కోడ్ పాటించాలని సూచించారు. పోటీలు నాకౌట్ పద్ధతిలో జరుగుతాయని చెప్పారు. అలానే మ్యాచ్ రిఫరీలు చెప్పిన విధంగా ఆటగాళ్లు నడచుకోవాలని, ఏ నిర్ణయం తీసుకోవాలన్నా కమిటీ వారిదే అంతిమ నిర్ణయంగా చెప్పారు. పోటీలకు పది నిమిషాల ముందే ఆయా క్రీడాజట్లు యాజమాన్యం వద్ద రిపోర్టు చేయాలని సూచించారు. సమావేశంలో స్కూలు డైరెక్టర్ జెరార్డ్ ఫెరీరా, స్కూలు పీడీ గూడూరి శాంతి వరప్రసాద్, ఫుట్‌బాల్ రిఫరీ దొడ్డా రాజీవ్, త్రోబాల్ రిఫరీ ఎం. వంశీకృష్ణ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్నను మళ్లీ సీఎంగా చేసే వరకు విశ్రమించం

- కేక్ కట్ చేసిన నాయకులు


సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ కేక్ కట్ చేస్తున్న డేవిడ్ మనోహర్, సరళ, తదితరులు

చీరాల టౌన్: రాష్ట్రంలోని అన్నీ సామాజిక వర్గాల అభ్యున్నతికి పాటుపడటంతో పాటు రాష్ట్రాభివృద్ధికి అంకుఠిత దీక్షతో పనిచేస్తున్న సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసేంతరకు ఉపక్రమించమని నూతనంగా క్రిస్టియన్ మైనార్టీస్ సెల్ రాష్ట్ర కమిటీ జోనల్ ఇన్‌చార్జి పట్టెం డేవిడ్ మనోహర్, మైనార్టీ రాష్ట్ర సెక్రటరీ మోపర్తి మేరీ ఉమస్ సరళలు అన్నారు. శుక్రవారం వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయం ప్రకటించిన పార్టీ పదవుల్లో చీరాలకు చెందిన డేవిడ్ మనోహర్, సరళకు పదవులు కేటాయించడంతో దండుబాటలోని కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ కేక్ కట్ చేశారు. పార్టీ పట్టణాధ్యక్షుడు కొండ్రు బాబ్జి, కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండీ తాడివలస దేవరాజ్, పార్టీ నాయకులు హాజరై నూతనంగా పదవులు పొందిన వారిని పూలమాలలతో సత్కరించి అభినందించారు. ఎంతో నమ్మకంగా పార్టీ పదవులు పొందిన నాయకులు నిబద్ధతతో పని చేసి పార్టీని బలోపేతం చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ మళ్లీ అధికారంలోకి వచ్చి సీఎంగా మళ్లీ వైఎస్ జగనన్నే కొనసాగేలా ప్రణాళికా బద్ధంగా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పట్టెం డేవిడ్ రాజ్, చక్రవర్తి, శామ్యూల్, విలియమ్, అగస్టీన్ తదితరులు ఉన్నారు.

### 18న ఉచిత యోగా శిక్షణ శిబిరం

చీరాల: ది యంగ్ ఫ్రెండ్స్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 18 నుంచి 31వ తేదీ వరకు స్థానిక ఎస్‌వీఎస్ఎస్‌జేఆర్ కళ్యాణ మండపంలో ఉచిత యోగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కన్వీనర్లు గుగ్గిలం శ్రీనివాసులు, తులాబందు వెంకట సురేష్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరిచయ కార్యక్రమాన్ని ఆదివారం సాయంత్రం 6గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సంఘకాపరుల ఐక్య క్రిస్మస్ వేడుకలు


వాక్య సందేశం అందిస్తున్న లూథర్ శాస్త్రి

చీరాల రూరల్: చీరాల పట్టణ సంఘకాపరులు, పాస్టర్ల ఆధ్వర్యంలో కొత్తపేటలోని సెయింట్ పాల్స్ స్కూలులో శుక్రవారం ఐక్య క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముందుగా రెవరెండ్ దాసరి లూథర్ శాస్త్రి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దేవుని వాక్య సందేశం అందించారు. క్రీస్తు పుట్టుక ప్రపంచ మానవాళికి ఒక సందేశమని క్రీస్తు ప్రవచనాలు అనుసరణీయమని పేర్కొన్నారు. కేక్ కటింగ్ చేసి క్రీస్తు రాకను కాంక్షిస్తూ క్యాండిల్ సర్వీసు నిర్వహించారు. కార్యక్రమానంతరం 250 మంది పాస్టర్లకు నూతన వస్త్రాలు బహూకరించారు. కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు పాస్టర్ జాలా రాజేష్, ఉపాధ్యక్షులు క్లైమెంట్, బాబ్జి, సెక్రటరి ఎం. పాల్, ట్రెజరర్ పి. దేవదానం, యడం రవి శంకర్, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామికి కర్పూర హారతుల సేవ

వేటపాలెం: అణుమల్లిపేటలో వేంచేసియున్న అయ్యప్పస్వామి దేవస్థానంలో స్వామి మాలాధారులు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో హోమాలు, అభిషేకాలు చేశారు. ఉదయం స్వామివారి నగలపెట్టెను గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. మధ్యాహ్నం మాలాధారుల స్వాములకు చద్ది అందజేశారు. సాయంకాలం స్వామి వారికి గ్రామంలో హారతుల సేవ నిర్వహించారు.

# వైఎస్సార్ సీపీతోనే సంక్షేమం


పథకాల బ్రోచర్‌ను అందిస్తున్న నాయకులు

చీరాల టౌన్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని వైఎస్సార్ సీపీ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొత్తపాలెం, సాల్మన్‌సెంటర్ గ్రామ పంచాయతీల్లో పార్టీ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ సూచనలతో ఆంధ్రప్రదేశ్‌కి జగనన్న ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. కార్యక్రమాల్లో మండల పార్టీ అధ్యక్షులు ఎ.అంకాళరెడ్డి, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు ఎన్.రాజ్‌కుమార్, జేసీఎస్ కన్వీనర్ బి.సాంబశివరావు, జిల్లా కార్యదర్శి బండారు శివపార్వతి, పార్టీ నాయకులు బక్కా శివప్రసాద్ రెడ్డి, పోలయ్య, సుబ్బారావు, కొండలరెడ్డి, బాబురెడ్డి, వెంకటేశ్వరెడ్డి, ఆజాద్, చంద్ర, సుబ్బరామిరెడ్డి, సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను తెరచిన అధికారులు


వీరన్నపాలెంలో అంగన్‌వాడీ తాళాలు తెరుస్తున్న అధికారులు

పర్చూరు (చినగంజాం): అంగన్‌వాడీ కేంద్రాల నిర్వాహకులు కేంద్రాలకు తాళాలు వేసి తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహిస్తుండటంతో అధికారులు కేంద్రాల తాళాలు తెరచేందు చర్యలు తీసుకున్నారు. పర్చూరు మండలంలోని వీరన్నపాలెం అంగన్ వాడీ కేంద్రానికి నిర్వాహకురాలు తాళం వేసి వెళ్లడంతో వీఆర్వో కేంద్రం తాళాలు తెరచారు. అదే విధంగా ఇంకొల్లు మండలం దుద్దుకూరు అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీడీవో రాజ్యలక్ష్మి స్వయంగా అధికారులు, సిబ్బందితో కలిసి వెళ్లి తాళాలను తెరచి రికార్డులు స్వాధీనం చేసుకున్నారు.

## వైఎస్సార్ మాల దీక్ష ప్రారంభం


మున్నం శ్రీనివాసరెడ్డి

చినగంజాం: 2024లో వైఎస్సార్ మాల దీక్షను ప్రారంభించనున్నట్లు వైఎస్సార్ మాల వ్యవస్థాపకుడు మున్నం శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజల గుండెల్లో నిలిచిపోయారన్నారు. ఆయన మరణానంతరం ప్రజల దేవుడుగా మారారని అలాంటి మహోన్నత వ్యక్తికి కృతజ్ఞతగా ప్రవేశపెట్టిన రాజశేఖర్ రెడ్డి మాల దీక్షను తిరిగి కొత్త సంవత్సరంలో ప్రారంభిస్తున్నట్లు ఆయన వివరించారు. ఇడుపులపాయలోని రాజశేఖర్ రెడ్డి సన్నిధిలో దీక్ష కరపత్రాన్ని అవిష్కరించనున్నట్లు తెలిపారు. దీక్షకు అన్ని దీక్షల్లా రంగు దుస్తులు, దండలు, పసుపు కుంకుమలు, పూజలు ఎటువంటివి అవసరం లేదన్నారు. వైఎస్సార్ అభిమానులు పూర్తి వివరాలకు మున్నం శ్రీనివాసరెడ్డి 99897 27215 నంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

## ఉపకార వేతనాలకు విద్యార్థుల ఎంపిక


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు

జే.పంగులూరు: మండల పరిధిలోని కొండమంజులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరుగురు విద్యార్థులకు దీన్‌దయాల్ స్పర్శ యోజన స్కాలర్‌షిప్‌కు ఎంపికైనట్లు శుక్రవారం హెచ్‌ఎం ఐ అనిత తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుకు అభినందన సభ నిర్వహించారు. హెచ్‌ఎం అనిత మాట్లాడుతూ ఈ స్కాలర్‌షిప్‌కు రాష్ట్ర నుంచి మొత్తం 40 మంది విద్యార్థులు ఎంపిక కాగా పాఠశాల నుంచి ఆరుగురు ఎంపికైనట్లు తెలిపారు. అర్హత సాధించిన విద్యార్థులకు భారత తపాలశాఖ తరుపున విద్యార్థుల ఖాతాల్లోకి రూ. 6 వేలు నగదు బదిలీ అవుతుందని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉపాధ్యాయులను అభినందించారు.

## 19న పెన్షనర్స్ డే

చీరాల అర్బన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం చీరాల యూనిట్ ఆధ్వర్యంలో ఈనెల 19న స్థానిక పాపరాజుతోటలోని ఎస్జే రంగనాయకులు, బాపనమ్మ కళ్యాణ మండపంలో పెన్షనర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు రిటైర్డు ప్రిన్సిపాల్ బత్తుల బ్రహ్మారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పీఎస్ఎస్ఎన్ శాస్త్రి హాజరవుతున్నారన్నారు. కార్యక్రమానికి పెన్షనర్లు అందరూ హాజరుకావాలన్నారు.

## బీమా పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

కారంచేడు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే బీమా పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బాపట్ల జిల్లా సహకార శాఖాధికారి, మండల ప్రత్యేక అధికారి కేవీ రామారావు అన్నారు. శుక్రవారం ఆయన మండలంలోని స్వర్ణ, స్వర్ణపాలెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దారు వెంకటరత్నం, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, నోడల్ ఆఫీసర్ రమేష్‌బాబు, డాక్టర్ షాలినీ, సర్పంచ్ మధుసూదనరావు పాల్గొన్నారు.